# ఆ రాత్రి



శ్రీ ఐ. సూర్యనారాయణ

సాయంకాలమైంది. అందరమూ ఇంటికి చేరుకొంటున్నాము. ఇంటికి చేరగానే ఇంట్లో హాడావుడి జరుగుతోంది. ఏమిటా అని చూద్దును కదా - సినిమాకు పంపించమని చెల్లి గోలచేస్తోంది.

"రోజూ సినిమాల కెళ్లడానికి డబ్బు లెక్కడున్నాయే?" అని అమ్మ కసిరికొడుతూంది.

"రోజూ ఎక్కడే వెళ్త? వెళ్ళి నెలపైగా అయింది" అంది చెల్లాయి.

"నిన్న కృష్ణుడు, మొన్న అన్నయ్యా, ఇవాళ నువ్వు! ఇంత మందికీ రోజూ ఎక్కడనుంచి డబ్బులు ఇవ్వగలను?" అంది అమ్మ.

"అయితే! వాళ్ళకెందుకిచ్చావు?" అని చెల్లాయి ఎదురు ప్రశ్న వేశింది.

"ఛా! ఊరుకో. వాళ్ళు పెద్దవాళ్లు. వాళ్లకీ నీకూ ఒకటే? ఊరుకో. లేకపోతే రెండు వేయగలను!" అనేసరికి చెల్లాయి ఊరుకొంది.

ఆరాత్రి అది భోజనం మానేసింది. నాన్నగారు ఎంత బ్రతిమాలినా లొంగలేదు. చివరకు విసుగెత్తి నాన్నగాగు కూడా రెండు దెబ్బలు వేశారు. దాంతో అన్నయ్యా మండిపడి "పోతే పోయింది వెధవ డబ్బు! సినిమాకు పంపించకూడదూ-యింతలాగ ఏడిపంచకపోతే? ఇంతమంది వెళ్లుతుంటే దీని కొక్కర్తికే నేమిటీ వచ్చింది?" అన్నాడు.

"ఆ! కూర్చున్నాయి రా, డబ్బులు! నీకెందుకు వూరుకో!" అంది అమ్మ.


రాత్రి పన్నెండు దాటింది. చెల్లాయి ఇంకా మూలుగుతూనేవుంది. ఉన్నట్లుండి ఒక్క కేక వేసి అమ్మమీద పడిపోయింది.

"ఏమిటే" అని అమ్మ త్రుళ్లిపడి లేచింది.

"అమ్మా! పామే!!" అంది చెల్లాయి

"ఏదీ? ఎక్కడే?"

"అదిగోనే; నామంచం క్రింద!"



"అమ్మో నా తల్లీ, నిజమేనే! చచ్చాము రా దేవుడా. ఇదెక్కడి గొడవరా నాయనా" అంటూ కేక లేస్తోంది అమ్మ. ఆ కేకలకి మా నాన్నారు లేచిపోయి "ఏమిటే! అర్ధరాత్రయినా పడుకోక ఆ కొండ కేకలు?" అన్నారు.

"కొండ కేక లేమిటండీ; ఆ మంచం క్రింద పాము దూరేను?" అంది అమ్మ. దాంతో నాన్నారు "ఏదీ! ఎక్కడ! ఇపుడే చంపేస్తాను" అంటూ గాభరాగా మంచంమీద నుంచి లేచారు.

"మీరుండండి. అదే విషప్పామో ఏమిటో: ప్రక్కింటి బ్రహ్మయ్య గారిని లేపండి" అని అమ్మ అనేసరికి, నాన్నగారు చల్లబడి ప్రక్కింటి బ్రహ్మయ్యగారిని లేపారు.

ఈ గొడవకి మా నాయనమ్మ కూడా నిద్ర లేచింది: "ఈ యింట్లో ఏ ముహూర్తాన్న దిగామో గాని,- భగవంతుడా! - నిన్న తేలు, ఇవాళ పాము! ఇంక రేపేమిటో? రామ రామ! నేనీ యింట్లో వుండను. ఇల్లు మార్చిరా బాబూ అంటే మార్చవు కద!" అని ఇక వరస మొదలెట్టింది. దాంతో నాన్నగారికి వళ్లు మండి "నువ్వూరుకో అమ్మా" అన్నారు.

"అవును! నా మాట ఎపుడు విన్నావు గనుక! వింటే యిలా గుండేదా? అంతా నా ఖర్మ గాని! నేను వెళ్ళిపోయిన తర్వాత గాని తెలియదులే" అంటూ మా నాయనమ్మ సాధింపు లంకించుకుంది.

"ఇపుడెందుకండీ - అంత లేని మాటలనడం? మీరూరుకోండి" అని మా అమ్మ అనేసరికి ఆవిడ శాంతించింది.

ఇంతలో బ్రహ్మయ్యగారు పెద్ద కర్ర పట్టుకొచ్చారు. "ఏదీ! ఎక్కడుందండీ? పామును చూసి యింత గాభరాపడతారేం? నల్లిని నలిపినట్లు నలిపి పారేస్తాను" అని మొదలెట్టారు.

"అయ్యయ్యో! ఖర్మ ఇంట్లోనే చంపుతారేమిట్రా?" అని నాయనమ్మ అందుకుంది మళ్ళీ.

"ఇంట్లో కాకపోతే, పాముని వీధిలోకి పిలుచుకుపోయి చంపుతామా ఏమిటే? నువ్వూరుకోవే" అని నాన్న విసుక్కున్నారు.

ఇంతలోనే కృష్ణుడు "నాన్నోయ్! పాము విషం క్రక్కుతోంది" అన్నాడు. అందరం ఆశ్చర్యపడ్డాం. అందరి గుండెలు దడదడ కొట్టుకో సాగినై.

"వేగిరం చంపండి; బ్రహ్మయ్య గారూ" అని నాన్న అన్నారు.

"అవునండోయ్! నిజమే విషం కక్కుతోందండోయ్!" అన్నారు బ్రహ్మయ్యగారు కొట్టకుండానే. "ఇంతసేపట్నుంచీ అది కదిలినట్లే లేదు. అసలు అది పాము కాదేమో" అన్నారు నాన్న, సందేహిస్తూ.

"అయ్యో! కాకపోవడమేమిటీ? ముసలి పామండీ! కదలకపోతే చచ్చిపోయిందని అవతల పారేస్తామని వేషాలు వేస్తోంది- వెధవ వేషాలు!! అదంతా నటన సుమండీ! మీరేమీ భయపడకండి. దీనూసు నాకు వదలేయండి" అన్నారు బ్రహ్మయ్యగారు, కర్ర గాలిలో తిప్పుతూ. మాకు గుండెలు పీచు మంటున్నై, ఏక్షణంలో అది కదుల్తుందోనని.

ఇంతలో అన్నయ్య లేచిపోయి "ఏమిట్రా ఫూల్స్! అర్ధరాత్రయినా పడుకోరు. ఇడియట్స్" అంటూ చరచరా గదిలోకి వచ్చేసి, చెల్లి మంచమెక్కి కూర్చున్నాడు.

"అయ్యో నాయనా! పామురా!! లేపురా-అక్కడ నుంచీ!" అని అమ్మ లబోదిబోమంది.

ఆ కేకతో "ఎక్కడే పామెక్కడే?" అని కేకేసి ఎగిరి గంతేశా డన్నయ్య. ఆ ఊపులో చెల్లాయిని ఢీకొనేసరికి అది క్రింద

"చూడు సరోజా! ఈ వేళ నీ పుట్టిన రోజు పండుగ అన్న విషయం నేను మరచిపోయానని అనుకొంటున్నావేమో! ఇదుగో నీకోసం యీ నెక్లేస్ కొను క్కొచ్చాను."

"నెక్లేస్ కొనుక్కొచ్చారా?- కొత్త కారు కొనిపెట్టుతామని మాట యిచ్చారు: మరచిపోయారా?"

"ఎబ్బే లేదు! కానీ నకిలీ కారులు అమ్మే వాడెవ్వడూ కనిపించలేదు. అందుకని..."


నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిస్సత్తువ, శుక్లనష్టమును వారించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బా రు. 3-4-0 పోస్టేజి 12 అ.

పి. సి. ఏ. శ్రీకంపెనీ "ఆయుర్వేదసమాజం"

పెరిదేపి- నెల్లూరు జిల్లా.

# ఆ రాత్రి

...డి ఏడుపు లంకించుకొంది. చూస్తారేం” అంటారు నాన్నారు.
...చంపండి బ్రహ్మయ్యగారూ! “వద్దండి బ్రహ్మయ్యగారూ”




అంటుంది నాయనమ్మ.

ఆ బ్రహ్మయ్య గారు కొట్టరు. పాము కదలదు. మమ్మల్ని భయం పీక్కుతింటున్నది. ఇంతలో కే అన్నయ్య ఫక్కున నవ్వేడు. “ఏమిట్రా వెధవా. చస్తుంటే సంధి మింత్రంలాగ నవ్వుతావేం?” అన్నారు నాన్నగారు.

“అది కాదు నాన్నారూ! అది పాము కాదు. సాయంత్రం నేనక్కడ నారపీచు పడేశాను” అంటూ దాన్ని చేతితో యివతలికి తీశాడు.

“నేననుకొన్నంత పనీ అయింది. ‘తీసేయరా నాయనా! ఎవళ్లేనా పామనుకుంటారు’ అని అప్పుడే అంటే తీశావు కాదు” అంది అమ్మ.

“ముందే ఎందుకు ఏడవలేదు ఈముక్క” అని నాన్నారు విసుక్కున్నారు. “ముందు చూడగానే నాకూ భయమేసిందండీ. ఆభయంలో యీమాటే జ్ఞాపకం రాలేదు” అన్నది అమ్మ. “అయితే అది ఏమిటి – ఆ మడుగు?” అన్నారు నాన్నారు.

“అదా! అది చెల్లాయి పోసింది నాన్నా!” అన్నాడు కృష్ణుడు.

“ఆరి! మీ తస్సా చెక్కా! ఎంతపని చేశారురా?” అని చెమట తుడ్చుకుంటూ బైట పడ్డారు బ్రహ్మయ్యగారు.

అప్పటికి తెల్లవారుఝాము 4 గం॥ లయింది. ఎవళ్లకీ నిద్ర లేదు. అందరూ కలిసి చెల్లాయిని తిట్టారు. దానికావేళ తిట్ల రోజయింది. ఆ రాత్రి తలచుకుంటే నాకిప్పటికీ నవ్వువస్తూంటుంది.

★